రాజ్యాంగ దినోత్సవాన.. రెడ్‌బుక్ టెర్రర్!

రిగ్గింగ్‌ను అడ్డుకున్న మహిళలు

రిగ్గింగ్ ప్రయత్నాన్ని మహిళలు పలుచోట్ల అడ్డుకున్నారు. గొట్లూరులో మంత్రి సత్యకుమార్ పీఏ హరీష్ రిగ్గింగ్‌కు ప్రయత్నించారంటూ మహిళలు అడ్డుకున్నారు. తాడిగడప మున్సిపాలిటీ 24వ వార్డులోని 76, 77 బూత్‌లలో దొంగ ఓట్లు వేయించే ప్రయత్నాన్ని వైయస్సార్‌సీపీ ఏజెంట్లు అడ్డుకున్నారు. సిద్ధవటం మండలం ఉప్పరపల్లిలో దొంగ ఓట్లు వేసేందుకు వచ్చారన్న అనుమానంతో కొందరిని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. బి.కొత్తకోటలో బయటి నుంచి వచ్చినవారిని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ ప్రశ్నించారు. రేణిగుంటలో జనసేన ఏజెంట్లను బయటకు పంపి టీడీపీ రిగ్గింగ్‌కు అవకాశం కల్పిస్తున్నారంటూ వినుత కోట పోలీసులను నిలదీశారు.

రాజ్యాంగ దినోత్సవాన రక్తపాతమా?


రాజ్యాంగ దినోత్సవాన ఓటు హక్కును హరించిన చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. రిగ్గింగ్, దాడులు, దౌర్జన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బూత్ దగ్గర తనబాధ్యత నిర్వర్తించేందుకు వెళ్లిన మనిషిరక్తగాయాలతో ఆసుపత్రికి పోవాల్సినదుస్థితి రావడం రాజ్యాంగం తలదించుకునేలా చేస్తోందని ఆవేదన వ్యక్తమవుతోంది. ఏజెంట్లను గెంటేయడం, దాడులు చేయడం, దౌర్జన్యంగా రిగ్గింగ్ చేయడం, ఓటు హక్కును హరించడం లాంటి తీవ్రమైన దుర్మార్గాలకు పాల్పడటంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది. దాడి చేసినవారిపైనా, విధి నిర్వహణను విస్మరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



రాష్ట్రాడు నియోజకవర్గంలోని కనగానపల్లి, నరసంపల్లి పోలింగ్ కేంద్రాల వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ శ్రేణుల రాళ్లదాడి. రిగ్గింగ్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహిళలను బలవంతంగా బయటకు నెట్టిన పోలీసులు.



రాష్తాడు నియోజకవర్గం కోనాపురం, పాతపాళ్యం, నరసంపల్లి గ్రామాల్లో టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత వర్గీయుల దాష్టీకం... తగరకుంటలో వైఎస్సార్ సీపీ సర్పంచ్ అభ్యర్థి భర్త పై టీడీపీ గూండాల దాడి. గ్రామస్తుల నిరసన







అనంతపురం రూరల్ మండలం కట్ట కిందపల్లి గ్రామంలో టిడిపి నాయకుల దాడిలో గాయపడిన గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకుడు బోనగిరి చంద్రశేఖర్ రెడ్డి

రిగ్గింగ్, దొంగ ఓట్లు ఎక్కడెక్కడంటే..

ప్రాంతం	బూత్ వద్ద వివాదం
జొన్నలగడ్డ, నరసరావుపేట మండలం	తమను లోపలికి రానివ్వకుండా టీడీపీ ఏజెంట్లు రిగ్గింగ్ చేస్తున్నారని వైయస్సార్‌సీపీ మహిళా ఏజెంట్లు ధర్నాకు దిగారు. పోలీసులతో ఘర్షణ తర్వాత లాఠీఛార్జి జరిగింది.
వెల్లటూరు, బొల్లాపల్లి మండలం	వినుకొండ నుంచి వచ్చిన టీడీపీ వర్గీయులు బూత్‌లలోకి వెళ్లి రిగ్గింగ్ చేస్తున్నారంటూ గ్రామస్థులు వారిని అడ్డుకున్నారు.
రామగిరి, కనగానపల్లి మండలాలు	ఏజెంట్లను బయటకు పంపి టీడీపీ వర్గీయులు రిగ్గింగ్ చేశారంటూ ఓటర్లు కేంద్రాల వద్ద బైఠాయించారు. కనగానపల్లి, నరసంపల్లి కేంద్రాల్లో రిగ్గింగ్‌ను వైయస్సార్‌సీపీ శ్రేణులు ప్రత్యేకంగా ప్రస్తావించాయి.
బుక్కచర్ల, రాప్తాడు నియోజకవర్గం	వైయస్సార్‌సీపీ ఏజెంట్లను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఏజెంట్లను తీసుకెళ్లి టీడీపీ రిగ్గింగ్‌కు ఎలా అవకాశం కల్పిస్తారంటూ వైయస్సార్‌సీపీ నేత నల్లపరెడ్డి పోలీసులను నిలదీశారు.
హుస్సేన్‌పురం, వెలిగండ్ల మండలం	వైయస్సార్‌సీపీ ఏజెంట్లను బయటకు పంపి సీవి రామకోటయ్య దగ్గరుండి 30 ఓట్లు వేయించారని వైయస్సార్‌సీపీ ధ్వజమెత్తింది.
గన్నవరం, కృష్ణా జిల్లా	బాలుర హైస్కూల్ బూత్‌లో టీడీపీ ఏజెంట్లు రిగ్గింగ్ చేస్తున్నారంటూ వైయస్సార్‌సీపీ నేతలు ఆందోళనకు దిగారు. మాజీ ఎమ్మెల్యే వంశీ కేంద్రానికి చేరుకున్నారు. పోలీసులు కార్యకర్తలను చెదరగొట్టారు.
పాలిలి నగర పంచాయతీ	కందుల రోహిత్‌రెడ్డి అనుచరులతో కలిసి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని, తమ కార్యకర్తలపై దాడి చేశారని వైయస్సార్‌సీపీ వర్గాలు పేర్కొన్నాయి.
అనంతపురం రూరల్, రాజీవ్ కాలనీ	రూరల్ పంచాయతీలో నకిలీ ఓటరు కార్డులతో టీడీపీ వర్గీయులు ఓట్లు వేశారంటూ వైయస్సార్‌సీపీ నేతలు ప్రశ్నించారు. రాజీవ్ కాలనీలో దొంగ ఓట్లపై ఇరుపార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది.
ఆలూరు, కర్నూలు జిల్లా	జిల్లా పరిషత్ హైస్కూల్ బూత్‌లో దొంగ ఓట్లు వేసి వేలిపై సిరా గుర్తులు చెరిపేస్తున్నారంటూ వైయస్సార్‌సీపీ నాయకులు వీడియో తీశారు. చిత్రీకరణను టీడీపీ వర్గీయులు అడ్డుకున్నారు.
పెదముషిడివాడ, పరవాడ మండలం	దొంగ ఓట్ల వ్యవహారంలో ఇద్దరు మహిళలను పోలీసులు పరవాడ స్టేషన్‌కు తరలించారు.
నీలకంఠపురం, బుచ్చయ్యపేట మండలం	పోలింగ్ సిబ్బందే ఇతరుల ఓట్లు వేశారంటూ ఏజెంట్లు అధికారులను నిలదీశారు.